

తిరుపతి జిల్లా ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తొలి కలెక్టర్‌గా విచ్చేసి పాలనా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె.వెంకట రమణారెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించకుంటే...

సమ్మెలోకి పారిశుధ్య సిబ్బంది..!

మున్సిపల్ కమిషనర్‌కు నోటీసు ఇచ్చిన కార్మికులు

ప్రజాశక్తి - గూడూరు

గూడూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెలోకి వెళతామని ముందస్తు నోటీసును సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్‌కు మంగళవారం అందజేశారు. మున్సిపాలిటీ గ్రేడ్ వన్ అయినప్పటికీ పారిశుధ్య సిబ్బందికి ఇవ్వాల్సిన జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన వేతన బకాయిలు ఇంతవరకూ ఇవ్వలేదన్నారు. అలాగే ఏడుగురు కార్మికులకు సంబంధించి పది నెలల జీతాన్ని ఆపేశారని తెలిపారు. 90 మంది శానిటరీ వర్కర్స్‌కు సంబంధించి మూడు నెలల నుంచి ఆగి ఉన్న హెల్త్ అలవెన్స్‌లు వెంటనే చెల్లించాలని2005 నుంచి 2012 వరకూ ఆగి ఉన్న ఇపిఎఫ్ వెంటనే చెల్లించాలని, 2005 నుంచి 2017 వరకు ఆగి ఉన్న ఇఎస్‌ఐ వెంటనే ఇవ్వాలని, మున్సిపల్ వర్కర్స్‌కు ఇవ్వాల్సిన ప్రొవిజన్స్, కొబ్బరినూనె, పాదరక్షకులు, యూనిఫాం, మాస్క్‌లు వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రతి ఆదిఆరం సెలవు మంజూరు చేయాలని, ఇటీవల మృతిచెందిన రాజేష్, శ్రీనివాసులు, రామయ్య, పోలయ్య, పుష్పలకు సంబంధించి ఐదు కుటుంబాలలోని వారసులకు పని కల్పించాలని డిమాండ్‌చేశారు. అలాగే అరవై ఏళ్లు నిండిన ముగ్గురు కార్మికులను తొలగించారని, ఆ ముగ్గురిలో ఒకరికి ఇంతవరకూ జీతం వేయలేదని తెలిపారు. ప్రతినెలా రెండో సోమవారం కమిషనర్ శానిటరీ వర్కర్స్‌తో సిబ్బంది సమస్యల పరిష్కారానికి సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమ్మె నోటీసు అందజేసిన 14 రోజుల్లోపు సమస్యలు పరిష్కరించని పక్షంలో, నిరవధిక సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.గోపీనాథ్, జోగి శివకుమార్, బివిరమణయ్య, అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, బి.మురళి, జి.మణి, బి.అంకయ్య, బి.ప్రసాద్, సిహెచ్ మహేష్, ఎ.శాంతిర్ధన్, రాజేష్ పాల్గొన్నారు.

శ్మశాన స్థలం కోసం...

శవంతో రోడ్డుపై ధర్నా

- ఇరు గ్రూపుల 'రాజకీయ' నిరసనగా మార్పు
- కిలోమీటర్ల కొద్దీ నిలిచిపోయిన వాహనాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శ్మశాన స్థలం కోసం ఏళ్లతరబడి అడుగుతున్నా పట్టించుకోవడం లేదని తిమ్మినాయుడు పాళెం అంబేద్కర్ విగ్రహం వద్ద మృతదేహంతో ధర్నా జరిగింది. దాదాపు ఐదు గంటల పాటు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. కిలోమీటర్లకొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 10.30 అయినా ఉద్రిక్త వాతావరణంలోనే శవంతో ఇరు వర్గాల వారు ఉండటం గమనార్హం. శ్మశాన స్థలం ఉందని ఒక గ్రూపు, లేదని మరో గ్రూపు వాదోపవాదాలతో రాజకీయ నిరసనగా నిరసన మారింది. వివరాలిలా ఉన్నాయి.

1981 ప్రాంతంలో తిమ్మనాయుడుపాలెంలో ఒక్కొక్కరికి ఐదు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఆనాటి నుండి స్మశానానికి స్థలాన్ని చూపలేదని, ఏళ్ల తరబడి స్మశాన స్థలం మంజూరు కోసం అధికారులు, ప్రజాప్రతినిదుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఒక వర్గం శవంతో అంబేద్కర్ విగ్రహం ఎదుట రోడ్డుపై నిరసనకు దిగారు. మంగళవారం తిరుపతి -కరకంబాడి మార్గంలోనీ తిమ్మి నాయుడు పాలెం వద్ద ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అగరం నేలమ్మ సోమవారం రాత్రి మతి చెందితే ఉద్దేశపూర్వకంగా టిడిపి నాయకుడు వెంకటరత్నం తన అనుచర వర్గంతో కలిసి శవం రోడ్డుపై ఉంచి హై డ్రామా ఆడుతున్నారని, వాస్తవానికి 199 సర్వే నంబర్లో ఒక ఎకరా 45 సెంట్లు భూమి స్మశాన స్థలంగా ముత్తాతల కాలం నుండి వినియోగించుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ అనిల్ కుమార్ మీడియాకు తెలిపారు. అయితే పూర్వీకుల నుండి వినియోగిస్తున్న స్మశాన స్థలాన్ని టిడిపి నాయకుడు వెంకటరత్నం అతని అనుచరులు కలిసి ఇల్లు కట్టుకొని అమ్ముకోవాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు టిడిపి నాయకుడు వెంకటరత్నం స్మశాన స్థలం తిమ్మినాయుడుపాలెంకు 3 కిలోమీటర్ల పరిసర ప్రాంతంలో లేదని, వెంటనే తుమ్మినాయుడుపాలెం ప్రజలకు స్మశాన స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు సిఫార్సు లేఖలను అందించినారని తెలిపారు. ఇటీవల జగన్ మోహన్ రెడ్డి సర్కార్ దళితులు నివాసమున్న ప్రాంతాల్లో స్మశానాలు ఏర్పాటు చేసే విధంగా ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చారన్నారు. దీనికి తమ గ్రామస్తుల నుండి అర్జీ పెట్టుకున్నా ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు సమస్యను జఠిలం చేస్తున్నారే తప్ప సమస్యకు పరిష్కారం చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయంలో తిమ్మినాయుడుపాలెం ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలో దళితవాడకు స్మశాన స్థలాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు ముందుకు పడిన నేటికీ ఆచరణకు నోచుకోకపోవడంతో సమస్య జఠిలమై గ్రామంలో రెండు వర్గాలుగా విడిపోయి ఒకరు శ్మశాన స్థలం కావాలని నిరసనలకు దిగుతుంటే, మరొకరు పూర్వం నుండి వినియోగించుకుంటున్న స్మశాన స్థలంలో ఆక్రమణలను తొలగించి పరిరక్షించాలని కోరుతూ డిమాండ్లు లేవనెత్తుతున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు సమస్యకు ఏ విధంగా పరిష్కారం చూపాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉండిపోయారు. దీనిపై అర్బన్ తాహశీల్దార్ వెంకటరమణను వివరణ కోరగా ముందు నుండి వినియోగించుకుంటున్న స్మశాన స్థలానికి ఎవరికీ పట్టాలు ఇవ్వలేదని అదంతా ఆక్రమణలలేనని తేల్చి చెప్పారు. నిరసనను విరమింపజేయాలని ఈస్ట్ డిఎస్పి మురళీకష్ణ, డిఎస్పి కాటమరాజు, రెవెన్యూ అధికారులు చేసిన చర్చలు ఎంతకీ ఫలితం ఇవ్వలేదు. ఉద్రిక్త వాతావరణం కొనసాగుతూనే వచ్చింది. సాయంత్రం 6:30 గంటల నుండి ప్రారంభమైన నిరసన కార్యక్రమం 9:30 గంటల వరకు కూడా కొనసాగుతూనే ఉండడంతో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు.

తిమ్మినాయుడుపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా ఆపితే తలకొరివి పెట్టేందుకు సిద్ధంగా ఉన్న కొడుకు

ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలకు న్యాక్ ఏ ప్లస్‌గ్రేడ్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలకు తొలి ప్రయత్నంలోనే న్యాక్ ఏప్లస్ గ్రేడ్ గుర్తింపు లభించింది. టిటిడి పరిపాలన భవనంలో మంగళవారం ఈవో ధర్మారెడ్డి చేతుల మీదగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్ అందుకున్నారు. ఎస్‌జిఎస్ కళాశాలలో ఉత్తమ విద్యాబోధన, కళాశాల నిర్వాహణ, గ్రంథాలయం, వసతిగృహాలు, కళాశాల ఆవరణంలో పచ్చదనం పెంపొందించి పర్యావరణ పరిరక్షణ ఇతర అన్ని అంశాల్లో ఉత్తమ విధానాలు అమలు చేస్తున్నందుకు న్యాక్ సంస్థ ఈ సర్టిఫికెట్ అందించింది. ఏడాది కాలంలోనే టిటిడిలోని అన్ని కళాశాలకు న్యాక్ ఏ ప్లక్‌గ్రేడ్ రావడానికి కృషి చేసిన జేఈవో సదాబార్గవవి, డిఈవో బాస్కర్‌రెడ్డి, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, కళాశాల ప్రిన్సిపాల్స్, సిబ్బందిని ఈవో అభినందించారు.

తీరిన అంగన్వాడీ వివాదం

ప్రజాశక్తి -వరదయ్యపాలెం దళితవాడలోని అంగన్వాడి కేంద్రంలో టీచర్ గా పనిచేస్తున్న ఆనందమ్మ ఇటీవల ఉద్యోగ విరమణ విషయంలో సిడిపీవో జోక్యం చేసుకున్నారన్న కారణంగా ఆయాకు తనకు మధ్య విభేదాలు తలెత్తడంతో సిడిపీవో ఇక్కడకు వచ్చేవరకు అంగన్ వాడీ కేంద్రాన్ని తీయబోమని తాళం వేశారు.మాజీ సర్పంచి తిలక్‌బాబు జోక్యం చేసుకుని ఆనందమ్మతో మాట్లాడారు. ఆయాకు ఉద్యోగోన్నతి విషయంలో సిడిపిఒకు సంబంధం లేదని, ప్రభుత్వ భవనానికి తాళం వేయడం సమంజసం కాదని నచ్చజెప్పి కేంద్రానికి తాళం తీసి అంగన్‌వాడీ సిబ్బందికి అప్పగించారు. మాజీ సర్పంచి జోక్యంతో సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

నేడు చింతలచేను మాస్టర్‌ప్లాన్‌రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ ఆర్‌టిసి బస్టాండు సమీపంలోని చింతలచేను మాస్టర్ ప్లాన్ 80 అడుగుల నూతన రోడ్డును బుధవారం తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారు. మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఈరోడ్డు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుపతి ఎంపి మద్దిల గురు మూర్తి , తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష యాదవ్ , డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, యువనాయకులు డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ విచ్చేస్తారు.

ఈఎస్‌ఐ రోగులకు చిరుధాన్యాలపై అవగాహన

ప్రజాశక్తి-తిరుపతి సిటి

చిరుధాన్యాలను తినడం వల్ల కలిగే ఉపయోగాలపై రోగులకు ఈఎస్‌ఐ అసుపత్రి డాక్టర్లు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఈఎస్‌ఐ ఆసుపత్రి వద్ద జరిగిన కార్యక్రమంలో ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు పి.సునిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు మిల్లెట్స్ తినడం ద్వారా గుండె జబ్బులు, చక్కెర వ్యాధి, శరీరంలో కొవ్వు శ్వాసకోశ సంబంధ వ్యాధులు లాంటి ఇతర వ్యాధులను రాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం రోగులకు రాగిజావ అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంవో డాక్టరు శ్రీలత, స్వపన్న మంజరి, గాయత్రి, నర్సింగ్ సూపరింటెండెంట్ అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా కృష్ణారెడ్డి

ప్రజాశక్తి- తిరుపతిటౌన్

తిరుపతి నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా కృష్ణారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా మేయర్ డాక్టర్ శిరీషను కలిసారు. కృష్ణారెడ్డి నెల్లూరు ఆడిట్ అసిస్టెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్, బదిలీపై తిరుపతి నగర పాలక సంస్థ అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా విచ్చేశారు. మేయర్‌తో పాటు ఎగ్జామినర్ రామచంద్రారెడ్డి ఉన్నారు.

తిరుపతి 'స్మార్ట్ ప్రాజెక్టు' పనులపై బోర్డులో సమీక్ష

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

తిరుపతి అభివద్ధికై చేపట్టిన స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పనుల వివరాలను తిరుపతి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులపై డైరెక్టర్లతో ప్రత్యక్షంగాను, జూమ్ మీటింగు ద్వారా మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిలో జరుగుతున్న ప్రాజెక్టుల వివరాలను అనుపమ వివరించారు. ముఖ్యంగా శ్రీనివాససేతు మూడవ దశ పనుల గురించి వివరిస్తూ జూన్ కంతా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. తిరుపతి నగరం విస్తరిస్తూ జనభా పెరగడంతో వాహనదారులకు అవసరమైన చోట్ల ఫ్రి లెఫ్ట్ లు నిర్మించేందుకు కషి చేయాల్సిన అవసరముందని తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కాలపరిమితి పూర్తి అవుతున్నందున, స్మార్ట్ సిటీ పూర్తి చేసిన ఆస్తులన్నింటిని నిర్వహణ కోసం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్‌కు అప్పగిస్తూ బోర్డ్ తీర్మానం చేసింది. జూమ్ ద్వారా స్మార్ట్ సిటీ డైరెక్టర్స్, తిరుపతి జిల్లా పోలీస్ ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, టిటిడి జెఈఓ సదాభార్గవి, డిల్లీ నుండి అండర్ సెక్రటరీ విజయకుమార్, తుడా వీసి హరికష్ణ, ఇండిపెండెంట్ డైరెక్టర్స్ రామచంద్రా రెడ్డి, డాక్టర్ రమాశ్రీ, జి.ఎం చంద్రమౌళీ, ఎస్.ఈ తిరుమాలిక మోహన్, ఎంఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆకట్టు'కొంటున్న' డ్వాక్రా బజార్ : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

తిరుపతి శ్రీవారి సన్నిధిలో అఖిల భారత డ్వాక్రా సదస్సు (ఎస్ఆర్‌ఏఎస్) సెర్ప్, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిల్పారామం నందు వివిద రాష్ట్రాలు ఉత్పత్తుల అమ్మకాలు విరివిగా జరుగుతున్నాయని కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ నందు అన్ని రాష్ట్రాల ప్రత్యేక వస్తువులు, వస్త్రాల అమ్మకాలు 175 స్టాల్స్ నందు ఏడు రోజులలో రూ.64.3 లక్షలు వ్యాపారం జరిగినదని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల ప్రత్యేకతను చాటే వస్తువులు, ఆభరణాలు, వస్త్రాలు అందుబాటులోకి తెచ్చినందుకు కొనుగోలు దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలియ జేశారు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలు నుండి రాత్రి 9 గంటల వరకు సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ సాంస్కతిక కార్యక్రమాలు పిల్లలను, కొనుగోలుదారులను ఎంతగానో విశేషంగా ఆకట్టుకొంటున్నాయని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహిళలు తయారు చేసే వస్తువులను అందరు కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ ఎగ్జిబిషన్ నందు డిఆర్‌డిఎ పథక సంచాలకులు ఏ.డి. జ్యోతి, ఏ పి డి. పి.ప్రభావతి, ఆంధ్రప్రదేశ్ సెర్ప్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి. ధనంజయ రెడ్డి పాల్గొన్నారు. కళాఖండాలతో ఆకట్టుకొంటున్న డ్వాక్రా ఉత్పత్తులు వివిధ రాష్ట్రాల వస్త్ర ఉత్పత్తులు, చీరలు, జ్యూవెలరీ, హ్యాండ్ లూమ్, హ్యాండి క్రాఫ్ట్, బెడ్ షీట్స్, గహాలంకరణ వస్తువులు, సాంప్రదాయ నేత వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, ఆభరణ వస్తువులు, గుంటూరు పచ్చళ్లు, ఆత్రేయపురం పూతరేకులు, కేరళ హల్వా, అలాగే ఆర్టిఫీషియల్ జ్యూయలరి, జ్యూట్ బోర్డ్ ఉత్పత్తులు, పోచంపల్లి, వెంకటగిరి జరీ, మంగళగిరి, గద్వాల్ వస్త్రాలు ఇక్కడ ప్రదర్శన, అమ్మకం విరివిగా జరుగుచున్నవని ఈ సందర్భంగా తెలిపారు.

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు..

పుత్తూరువాసి దుర్గకు ఆహ్వానం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

శ్రీశ్రీ కళావేదిక ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లో తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు పుత్తూరుకు చెందిన డాక్టరు సి.దుర్గాకు ఆహ్వానం లభించింది. 48 గంటల పాటు నిర్విరామంగా జరిగే ఈ సాహితీ సదస్సులో ఎంఆర్ పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తెలుగు బాషా పండితురాలుగా పని చేస్తున్న పి.దుర్గ పాల్గొననుంది. ఈ ఉత్సవాల ప్రదర్శనలో తన పద్య కీర్తనల ప్రదర్శనలో ఓ వరల్డ్ రికార్డులో తన పేరు నమోదు చేసుకోనుంది. ఈ సందర్భంగా ఆమె నిర్వాహకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

యాక్సెస్ మ్యూచువల్ ఫండ్ బ్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతిలో యాక్సెస్ మ్యూచువల్ ఫండ్ బ్యాంక్ బ్రాంచ్‌ను టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్ ప్రారంభించారు. స్థానిక లీలామహల్ సర్కిల్ వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ప్రతి చోట యాక్సెస్ బ్యాంకు వారి బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. వారి సర్వీసులు కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, యాక్సిస్ బ్యాంకు వారు శ్రీవెంకటేశ్వరస్వామి పాదాల చెంత కొత్త బ్రాంచిని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి పెట్టేవారు ఈ బ్రాంచిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ బ్రాంచి మేనేజరు శ్రీనివాసులు, విష్ణు కిరణ్, వైఎస్ఆర్‌సిపి నాయకులు మల్లారపు మధు, బ్యాంకు సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఇసుజు 'మూవర్' ఎగుమతి వాహనం ప్రారంభం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం

శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా ప్లాంట్‌లో తయారైన మొదటి 'మూవర్' (ఎం.ఓ.ఓ.డబ్ల్యూ.ఆర్) పథకం క్రింద తయారైన ఎగుమతి వాహనాన్ని మంగళవారం విడుదల చేశారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఇసుజు మోటార్స్ ఇండియా (ఐఎంఐ) మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మిట్టల్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ కిషిమోటో సమక్షంలో కేంద్ర కస్టమ్స్ అదనపు కమిషనర్ సాధు నరసింహారెడ్డి జెండా ఊపారు. ఇదే కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఎగుమతి వాహనాలు తయారయ్యే 'మూవర్' గోదామును లాంఛనంగా ఆవిష్కరించారు. సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ మూవర్ పథకం గురించి వివరిస్తూ, తయారీ సంస్థల ప్రయోజనాల కోసం దిగుమతి చేసుకున్న వస్తువులపై కస్టమ్స్ సుంకాలను తొలగిస్తూ భారత ప్రభుత్వ పరోక్ష పన్నులు, కస్టమ్స్ (సి బి ఐ సి) శాఖ ఈ పథకాన్ని ప్రారంభించిందని ఆయన చెప్పారు. తయారీ రంగంలో పోటీని అధిగమించడం, ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా భారతదేశాన్ని మార్చడం ఈ పథకం లక్ష్యంగా పేర్కొన్నారు. ఎగుమతులు నిర్వహించే ఇసుజు మోటార్స్ ఇండియా వంటి భారీ పరిశ్రమలకు 'మూవర్' పథకం వలన ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రాజేష్‌మిట్టల్ చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అతి తక్కువ వ్యవధిలో మూవర్ కార్యకలాపాలకు అనుమతి దక్కడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎంఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ కిషిమోటో మాట్లాడుతూ, తమ సంస్థ ఎదుగుదలకు అద్భుత సహకారం అందించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కతజ్ఞతలు తెలిపారు. మొత్తం ఉద్యోగుల సంఖ్య 1500 మందికాగా, 18శాతం మహిళా శ్రామికశక్తి, ఉద్యోగుల సంఖ్యలో 80 శాతం మంది ఆంధ్ర రాష్ట్రానికి చెందినవారే ఉన్నారు.

ఐఎంఐ అధ్యక్షులుగా రాజేష్ మిట్టల్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఇసుజు మోటార్స్ లిమిటెడ్, జపాన్‌కు చెందిన పూర్తి అనుబంధ సంస్థ ఇసుజు మోటార్స్ ఇండియా (ఐఎంఐ) తమ టాప్ మేనేజ్‌మెంట్‌లో కీలకమైన మార్పులను వెల్లడించింది. ఆ సంస్థ అద్యక్షులుగా నూతనంగా రాజేస్‌మిట్టల్‌ను, డిప్యూటీ ప్రెసిడెంట్‌గా యసుహితో కొండోను ప్రకటించారు. ఇసుజు ఇంజనీరింగ్ బిజినెస్ సెంటర్ ఇండియా అధ్యక్షలుగా, ఐఎంఐకు ఉపాధ్యక్షులుగా 2022 ఫిబ్రవరిలో బాధ్యతలు స్వీకరించిన రాజేష్ మిట్టల్, అప్పటి నుంచి వ్యాపారాన్ని ఏకీకృతం చేయడంపై దృష్టి సారించారు. కీలక ప్రాజెక్టులను ముందుకు నడిపిస్తూనే శ్రేష్టత, సహకార సంస్కృతిని పొందారు. నూతన బాధ్యతలను మంగళవారం స్వీకరించిన వారు మీడియాతో మాట్లాడుతూ సేల్స్ ఆపరేషన్స్, వ్యాపార వ్యూహాల పరంగా 28 సంవత్సరాల అంతర్జాతీయ అనుభవాన్ని బారతదేశానికి తీసుకువస్తామన్నారు. దేశీయ ఎగుమతి మార్కెట్‌లో ఇసుజు వృద్ధిని వేగవంతం చేసేందుకు తోడ్పడుతామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారిని పలువురు సంస్థ ప్రతినిధులు, అధికారులు అభినందించారు.

మాట్లాడుకుంటే మనస్పర్థలు పోతాయి..!

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

'భార్యపై అనుమానంతో నరికి చంపిన భర్త.. తమ్ముని వివాహేతర సంబంధానికి బలైన అన్న.. మహిళా వర్సిటీలో బిటెక్ విద్యార్థిని మృతి..' తాజాగా జరిగిన ఘటనలు.. తిరుపతి జిల్లాలో 'గంజాయి మత్తు' చాపకింద నీరులా ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.. ఈ నేపథ్యంలో ఇటీవల తిరుపతి నగరానికి విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ పద్మా కమలాకర్ విద్యార్థుల ఆత్మహత్యలు, భార్యాభర్తల మనస్పర్థలు తదితర అంశాలపై తమ అభిప్రాయాలను 'ప్రజాశక్తి'తో పంచుకున్నారు.

నేడు సమాజంలో చిన్నచిన్న కారణాలతో బలవణ్మరణాలకు పాల్పడుతున్నారు. కారణం ఏదైనా పరిష్కారం తప్పక ఉంటుంది. కాని దాన్ని అన్వేషించి ఆచరణ చేయలేక చాలా మంది విద్యార్థులు, మహిళలు, యువత ఆత్మహత్యలవైపు మళ్ళడం చాలా ఆందోళన కలిగించే అంశం. భావితరాలకు బాటలు వేయవలసిన గురతర బాధ్యత నుండి ప్రభుత్వ యంత్రాగం తప్పుకుంటుందా..? పిల్లల మనస్థత్వాలు గుర్తెరిగిన తల్లిదండ్రులు వెంటనే వారి మానసిక ప్రవర్తనకు తగిన కార్యచరణ చెయ్యకపోతే మూల్యం తప్పదు. నేటి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక రుగ్మతులు తొలగించుకొని ఆరోగ్యకరమైన వాతావరణంలో సమాజాన్ని నిలపడానికి గురతర భాధ్యతతో ముందుకుసాగుతున్న ప్రోగ్రెసీవ్ సైకాలజిస్ట్ అసోసియేషన్-ఇండియా జాతీయ అధ్యక్షురాలు హిప్నో పద్మా కమలాకర్‌తో ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించింది.

ప్రజాశక్తి : పిల్లలకు సెల్‌ఫోన్ అలవాటుతో ఇబ్బందులు వస్తాయా?

పద్మా కమలాకర్ : ఇబ్బందులు రావచ్చు. కాని నేడు మారుతున్న విద్యా ప్రమాణాలకు టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి సెల్‌ఫోన్ అవసరం. కాకపోతే తలిదండ్రులు పిల్లలకు ఏ సమయంలో సెల్‌ఫోన్లు ఇవ్వాలనేది నిర్ణయించుకోవాలి. వారిని పర్యవేక్షించాలి. ఇలా చేస్తూనే వారి ప్రవర్తనలో మార్పులు వస్తున్నాయో గమనించాలి. విలువలతో కూడిన విద్యను అందించిన నాడే సంపూర్ణ పౌరులుగా సమాజంలో ఎదగగలుగుతారు.

ప్రజాశక్తి : మత్తు పదార్థాలను వినియోగించే వారిని మార్చవచ్చా?

పద్మా కమలాకర్ : ఈ రోజు అరికట్టలేని స్థాయికి మత్తు పదార్థాల వినియోగం చేరుకుంది. ముఖ్యంగా దేశానికి ఎంతో కీలకమైన యువత పెడదారి పట్టడానికి అధికారుల వైఫల్యమూ, తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడమే కారణం. విచ్చల విడిగా అందుబాటులోకి రకరకాల డ్రగ్స్ రావడంతో అయోమయ పరిస్థితులు నెలకొంటున్నాయి. వీటిని తగిన కార్యచరణతో అడ్డుకట్ట వేయలేకపోతే ముమ్మందు చాలా తీవ్ర పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుంది.

ప్రజాశక్తి : భార్యాభర్తల మధ్య అంతరాలకు ఎలా పరిష్కారాలు చూపుతారు..?

పద్మా కమలాకర్ : నేడు వైవాహిక జీవితంపై చాలా మంది ఆవేశపూరిత నిర్ణయాలను తీసుకుంటూ మంచి భవిష్యత్తును చేజేతులా వృథా చేసుకుంటున్నారు. ఒకరి నిర్ణయాలను మరొకరు గౌరవించాలి. అలా గౌరవించని పక్షంలో అహం దెబ్బతిని ప్రతీకార నిర్ణయాల వేపుగా అడుగులు వేస్తుంటారు. అసలు భార్యాభర్తల మధ్య ఏర్పడే చిన్నపాటి మనస్పర్థలు కూర్చుని మాట్లాడుకోంటే వారే పర్కిరించుకోనే అవకాశం ఉంది. కాని నేడు చిన్నపాటి మనస్పర్థలు విడాకులు వరకు వెళ్తున్నాయి. మధ్యవర్తిత్వంతో అంతరాలు మరింతగా పెరుగుతాయేగాని శాశ్వత పరిష్కారానికి దారి చూపవు. భార్యభర్తల మధ్య లైంగికంగా ఉండే సాన్నిహిత్యం ఎప్పుడైతే కొరవడుతుందో అదే మనస్పర్థలకు, గొడవలకు, విడాకుల వరకు వేళ్లే ప్రమాదం ఉంది. ప్రజల మానసిక రుగ్మతులు తొలగించడానికి భాధ్యత గల సైకాలజిస్ట్‌లుగా సమాజ హితం కోసం మేం పనిచేస్తున్నాం.

'ప్రజాశక్తి'తో సైకాలజిస్ట్ పద్మా కమలాకర్

రాహుల్ గాంధీపై కుట్రతోనే అనర్హత వేటు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అక్రమ వ్యాపారాలు చేస్తున్న అదానీ వ్యవహారాలపై లోక్ సభ సాక్షిగా మాట్లాడినందుకే ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారని ఏఐసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ పై కుట్రకు వ్యతిరేకంగా ఈనెల 15 నుండి 25 వరకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, జిల్లా కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ' జై భారత్ సత్యాగ్రహం ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 7న లోక్‌సభలో 20 వేల కోట్లు అదాని లెక్కలు చూపకపోవడంపై లోక్ సభ జాయింట్ యాక్షన్ కమిటీని వేయాలని రాహుల్ డిమాండ్ చేశారన్నారు. ఈ డిమాండ్ తో ఉలిక్కిపడ్డ బిజెపి వెంటనే మరుగున పడిన పరువు నష్టం కేసును తెరపైకి తీసుకొచ్చి ఆగమేఘాలపై కోర్టులో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పు వచ్చేలా చేసిందన్నారు. అదానికి, బిజెపి పార్టీకి ఏమాత్రం అనుబంధం ఉందో ఇట్టే అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ ఛైర్మన్ చిరంజీవి, రాష్ట్ర అధికార ప్రతినిధి నారాయణ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు సిద్దయ్య, ఓబిసి సెల్ ఆల్ ఇండియా అధ్యక్షులు రామచంద్రయ్య పాల్గొన్నారు.

గూడూరు టౌన్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై అక్రమ కేసులు బనాయించడం హేయమైన చర్య అని ధర్మ రాజుల స్వామి దేవాలయ మాజీ ఛైర్మన్ గోపాలకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రాహుల్ గాంధీపై లేనిపోని కేసులు పెట్టి జైలు శిక్ష విధించడం సరికాదని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పాఠశాలల వద్ద విద్యార్థుల కోసం వేచి చూస్తున్న తల్లిదండ్రులకు.. విద్యార్థులకు, ఒంటిపూట బడులు ముగించుకొని ఇళ్లకు వెళ్లే విద్యార్థులకు మజ్జిగ అందించారు. కార్యక్రమంలో జనసైనికులు సంతోష్, సాయి, శివ, మహేష్, పెంచలయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య హవా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల(పుత్తూరు -1) విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షలో ఘన విజయం సాధించినట్లు ప్రిన్సిపల్ శరవణ తెలిపారు. 405 మంది విద్యార్థులు ప్రతిభ చూపారని.. గత సంవత్సరం కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణత కావడం ఆనందకరమన్నారు. విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించారు. ప్రిన్సిపల్ రవికిరణ్, డీన్ మోహన్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

'అత్తను అడ్డుపెట్టుకుని దోచుకున్నారు..!'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టీడీపీ హయాంలో 2014 నుంచి 2019 వరకు అత్తను అడ్డుపెట్టుకొని అల్లుడు దోచుకున్నారని వైసీపీ అధికార ప్రతినిధి తిరుత్తని వేణుగోపాల్, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆరె అజయ్ కుమార్ విమర్శించారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుపతి నగరాన్ని అబివృద్ధి చేయడానికి స్థానిక శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ఒకవైపు, మరోవైపు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విమర్శలు గుప్పించటం సబబు కాదన్నారు. చాణిక్య ప్రతాప్ అనే వ్యక్తి తెలుగుదేశం పార్టీ సభ్యుడని, కుటుంబ కలహాలు ఎదుర్కొంటున్న ఫ్యామిలీలోని వ్యక్తిని పెట్రోల్ పోసి హత్య చేశారన్నారు. హత్యలు చేసే వారికి కొమ్ము కాయటం తెలుగుదేశం పార్టీకి మామూలేమోనన్నారు. భార్యాభర్తలిద్దరూ అధికారంలో ఉండి తిరుపతిని ఎంత మాత్రం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ఎవరెవరికి ఎంత బలం ఉందో ప్రజలు తీర్పునిస్తారన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ వాసు యాదవ్, ఉదయ వంశీ, పసుపులేటి సురేష్ రాయల్, వినయ్, అరుణ్ యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా భగవాన్ మహావీరుని జయంతి

ప్రజాశక్తి-గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలో మహావీర్ జయంతి సందర్భంగా జైన్‌లు భగవాన్ మహావీరుడి పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జైన్‌లు చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మనీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు డివిజన్‌లోని తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు, ఆర్ఐలు, వీఆర్వోలతో మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కిరణ్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు విషయంపై చర్చించారు. నడికుడి- శ్రీకాళహస్తి బిజీ రైల్వే లైను, భూ సేకరణకు సంబంధించి వేగవంతం చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు.

రేపు సత్యవేడులో ఉద్యోగమేళా

ప్రజాశక్తి-సత్యవేడు: సత్యవేడు మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో ఈనెల 6న ఉద్యోగమేళా జరుగుతుందని ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్‌రెడ్డి తెలిపారు. మొబైల్ కంపెనీలో పని చేయడానికి క్యూస్ సంస్థ మహిళలకు ఉద్యోగమేళా నిర్వహిస్తోందని.. అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

చలివేంద్రాల జాడేదీ..!

● తాగునీటికి బాటసారుల కష్టాలు ● పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-ఓజిలి

రోజురోజుకీ పెరుగుతున్న భానుడి ఉష్ణతాపం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఉదయం 10 గంటలు దాటిందంటే చాలు మండలంలోని ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గ్రామాలతో పాటు మండల కేంద్రాల్లోనూ తాగునీటి చలివేంద్రాలు ఎక్కడా కనిపించడం లేదు. ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇందులో ప్రధానంగా చలివేంద్రాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఆలోచన అధికారులకు లేకపోవడంతో ప్రజలు దాహార్తి కోసం ఇబ్బంది పడుతున్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలంలో ఎక్కడా పంచాయతీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, నాయకులు చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర

ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రానికి నిత్యం ప్రజలు వివిధ పనులపై రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇప్పటికే ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ప్రభుత్వ శాఖ అధికారులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికార యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తున్నారు. మండల కార్యాలయాలకు వివిధ పనులపై దూర ప్రాంతాల నుంచి మండుటెండలో వస్తున్న ప్రజలకు కనీసం మంచినీటి సౌకర్యం కల్పించలేదు. మండల కార్యాలయాల వద్ద ఎక్కడా చలివేంద్రం లేకపోవడంతో మంచినీరు కొనుక్కున్న దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామాల్లో చలివేంద్రాలను ఇటు అధికార యంత్రాంగం.. అటు పాలకులు ఏర్పాటు చేయకపోవడంతో చలివేంద్రాల ఏర్పాటుకై దాతల సహాయార్థం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. కొన్ని పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటుచేస్తే వాటికి అయ్యే ఖర్చులకు నిధులు ఎవరు ఇస్తారనేది ప్రశ్నార్థకంగా మారడంతో గ్రామ పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటుకు ముందుకు రావడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అధికారులు ఈ ఏడాది చలివేంద్రాలు ఏర్పాటు చేసే ఆలోచనలు లేనట్టేనా అని ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మేల్కొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

దళితులపై దాడులు అరికట్టకుంటే ప్రభుత్వం పతనం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు అరికట్టకపోతే మోడీ, జగన్ ప్రభుత్వాల పతనం తప్పదని దళితుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పుత్తూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి డీహెచ్‌పీఎస్ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, మైనారిటీలపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. నిలిపేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని డిమాండు చేశారు. మాజీ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ జయరావు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను వివరించారు. ప్రతిఒక్కరూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని.. పుస్తకాలను చదవాలని సూచించారు. అనంతరం సత్యవేడు నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఇన్‌ఛార్జి ధనంజయ మాట్లాడుతూ మహిళలతో పాటు ప్రతిఒక్కరికీ ఓటు హక్కును కల్పించిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు దక్కిందన్నారు. అనంతరం.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి గోవిందస్వామి మాట్లాడుతూ దళితులు, గిరిజనులపై దాడులు విపరీతంగా జరుగుతున్నా.. ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు, రానున్న రోజుల్లో దళితులే తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, దళిత హక్కుల పోరాట సమితి తిరుపతి జిల్లా కార్యదర్శి చిన్నం కాలయ్య మాట్లాడుతూ కులానికి ఒకటి చొప్పున 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి రాజకీయ నాయకులు, రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించారని వాపోయారు. కార్యక్రమంలో వేపగుంట మాజీ సర్పంచ్ బాలాజీ, కెవిపిఎస్ పుత్తూరు నాయకులు విజయ్ , సుబ్బు, గోపి, బాబి , భాస్కర్ రాజేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'మా నమ్మకం నువ్వే జగన్' ప్రారంభం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పరమేశ్వరమంగళం పంచాయతీ కైలాసపురం గ్రామంలో మంగళవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని పుత్తూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేసనూరు సర్పంచ్ గోవిందస్వామిరెడ్డి, రామసముద్రం సర్పంచ్ కుమార్, నాయకులు నరసింహులు, బుజ్జి, హరీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండల పార్టీ అధ్యక్షులు ఆరని విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో పుత్తేరి గ్రామ సచివాలయంలో మంగళవారం సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయం కన్వీనర్ కొగిల రమేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ఈనెల 7వ తేదీ నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోకిల రవి, గిరిరెడ్డి, ధర్మయ్య , వెంకటయ్యర, నాగార్జున, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు. అలాగే జయచంద్రనాయుడు ఆధ్వర్యంలో కంచనపుత్తూరు గ్రామ సచివాలయంలో నాయకులు, వాలంటీర్లు, గృహసారథులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపాల్ రెడ్డి, గురునాథం, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, ఎంపీటీసీ రవి, కంచనపుత్తూరు సర్పంచ్ స్వప్న, ఎస్సీసెల్ కన్వీనర్ గురవయ్య, సర్పంచ్ చలపతి, ప్రసాద్‌పాల్, బాలశేఖర్, దశకుమార్, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

'చంద్రగిరి కోటపై మరోసారి వైసీపీ జెండా'

ప్రజాశక్తి-క్యాంపస్: చంద్రగిరి కోటపై మరోసారి వైసీపీ జెండా ఎగురవేసి శాసనసభ్యుడిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించడమే తమ లక్ష్యంగా పని చేస్తామని వైయస్సార్ విద్యార్థి విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి ఓబుళ రెడ్డి అన్నారు. తుమ్మలగుంటలోని మోహిత్ రెడ్డి నివాసంలో మంగళవారం కలిసి ఓబుళ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రదీప్, భాషా, నర్సింహులు, దినేష్, సెంథిల్, భార్గవ్, దిలీప్, సుబ్రహ్మణ్యం, నరేష్, ముబారక్, ప్రతాప్, తులసి నాయక్, నిరంజన్, ఓబులేసు, రవికుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాదుడు ప్రభుత్వాన్ని సాగనంపుదాం..!

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: కరెంటు ఛార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు, నిత్యావసర ధరలు పెంచుతూ పోతున్న వైసీపీ బాదుడు ప్రభుత్వాన్ని ప్రజలందరూ కలిసి సాగనంపడానికి సిద్ధం కావాలని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ పిలుపునిచ్చారు. మంగళవారం పుత్తూరు మున్సిపాలిటి ఎన్జీవో కాలనీలో 'ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని.. ప్రజలందరూ టీడీపీకి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ధనపాల్, ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు వేలు, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, పల్లిపట్టు మోహన్, కరుణ యాదవ్, బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి ప్రధాతని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కొనియాడారు. నాయుడుపేటకు తరలిపోతున్న ఆర్డీవో కార్యాలయాన్ని అడిగిన వెంటనే శ్రీకాళహస్తికి మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఆర్డీవో కేవస్ రామారావు, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ శివప్రసాద్, ఆర్టీవో దామోదర్ నాయుడు ఎమ్మెల్యేకి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తికి ఆర్టీవో కార్యాలయం రావడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదష్టమన్నారు. మొదటి వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆర్డీవో కార్యాలయం శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేయడం వల్ల సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి తిరుపతికి వెళ్లే పరిస్థితి తప్పిందన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకష్ణయ్య, వయ్యాల కృష్ణారెడ్డి, పసల సుమతి, రమాప్రభ, సునీత తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన వేదిక్ వర్సిటీ వైస్‌ఛాన్సలర్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ ఉప కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి సోమవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, కులపతి అబ్దుల్ నజీర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కులపతులు విశ్వవిద్యాలయ ప్రగతిని, విద్యా విధానాన్ని, అభివద్ధి పనులపై తెలియజేశారు. త్వరలో జరగబోయే విశ్వవిద్యాలయ ఏడో స్నాతకోత్సవానికి గవర్నర్‌ను ఆహ్వానించారు. విశ్వవిద్యాలయ కులసచివులు డా.ఏవీ రాధేశ్యామ్ గవర్నర్‌ను కలిశారు.

ఏపీఆర్‌జేసీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

ప్రజాశక్తి-క్యాంపస్: రాష్ట్రంలోని 7 ఏపీఆర్‌జేసీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2023-2024 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం పదో తరగతి ఏప్రిల్ 2023 పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చనికోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యాసంస్థల అధినేత డా.ఎన్.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 20 మే 2023న ప్రవేశ పరీక్ష జరుగుతుందని.. ఈనెల 24 వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్‌నంబర్లు 9399976999 , 8688888802 లను సంప్రదించవచ్చని తెలిపారు.

కులవివక్షత చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: ఎస్సీ, ఎస్టీలపై కుల వివక్షత చూపితే చట్టరీత్యా చర్యలు తప్పవని డిప్యూటీ తహశీల్దారు శివయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని కాటూరు ఎస్టీ కాలనీలో సామాజిక న్యాయంపై రెవెన్యూ అధికారులు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ పథకాలు అందకపోతే తమ దష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ రవి, గ్రామ కార్యదర్శి, వీఆర్వోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అజ్మీత్తుల్లఖాన్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-బాలాయపల్లి : అజ్మీత్తుల్లఖాన్ సేవలు మరువలేనివని తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నాడి తెలుసుకొని ప్రజలతో మమేకమై ఎఫ్ఏసీ తహశీల్దారుగా, డిప్యూటీ తహశీల్దారుగా సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణచంద్ర, సర్వేయర్ శరత్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఇలియాజ్ అహ్మద్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : చిల్లకూరు మండలంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారిగా పనిచేస్తున్న షేక్ ఇలియాజ్ అహ్మద్‌కు రాష్ట్రస్థాయి అవార్డు రావడం అభినందనీయమని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గిరినాథ్ అన్నారు. మంగళవారం జిల్లా పంచాయతీ రాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శంకర్ నారాయణ ప్రశంసాపత్రాన్ని గూడూరు పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయంలో ఇలియాజ్ అహ్మద్‌కు అందించి అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ కేవీ రవీంద్ర కుమార్, డివిజన్ కార్యాలయం ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పైపులైన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నందిమంగళం దళితవాడలో మరమ్మతుకు గురైన పైపులైన్లు తొలగించి కొత్తగా తాగునీటి పైపులైన్ పనులు చేపడుతున్నారు. మంగళవారం పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కెఎల్‌ఎన్ రెడ్డి పైపులైను పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

నేర వార్తలు

రూ.9 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి- బుచ్చినాయుడు కండ్రిగ రోడ్డుకు ఆనుకుని ఉన్న రామచంద్ర మిషన్ వద్ద 9 లక్షల రూపాయల విలువ చేసే గంజాయిని భారీగా స్వాధీనం చేసుకుని, 20 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి తెలిపారు. తిరుపతి ఎస్పి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అక్కడక్కడ గంజాయి సరఫరా జరుగుతోందని, నార్త్ ఇండియా నుంచి వచ్చిన కూలీలు అక్కడక్కడ దీన్ని వినియోగిస్తున్నారని గుర్తించామన్నారు. ఇవి ఎక్కడ నుంచి వస్తున్నాయి. ఎలా వస్తుంది అనే విషయాలను తెలుసుకుని, వాటిని అరికట్టేందుకు ఎస్ఈబి ఏఎస్పి రాజేంద్ర, లా అండ్ ఆర్డర్ ఏఎస్పి కులశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిఘా ఉంచామన్నారు. గంజాయి జిల్లాకు ఎలా వస్తుంది, ఎక్కడ నుంచి వస్తుందనే విషయాన్ని పూర్తిగా నిర్ధారణ చేసుకున్న తర్వాత జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ఇందులో బాగంగా శ్రీకాళహస్తికి చెందిన నాగేంద్ర అనే వ్యక్తి పట్టుబడ్డాడు. ఇతను అరకు నుంచి గంజాయి తెప్పించుకుని పరిసర ప్రాంతాలలో సరఫరా చేస్తున్నాడు. దీంతో పాటు ఇతర రాష్ట్రాలైన కేరళ, చెన్నయ్‌లకు కూడా ఇతను సరఫరా చేస్తున్నాడని తెలిసింది. దీంతో సంబంధం ఉన్న ప్రతి ఒకర్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. 22 కేజీల గంజాయితో పాటు 20 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇందులో పాత నేరస్తులూ ఉన్నారన్నారు. వీరిపై పీడీ యాక్టు ఓపెన్ చేస్తామన్నారు. తిరుపతి జిల్లాలో గంజాయిని నిర్మూలించాలనే ఉద్దేశంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. గంజాయి రవాణా, అమ్మడం, వాడడం ఈ మూడింటిని నివారించేందుకు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారీస్థాయిలో గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులను అదుపులోకి తీసుకున్న శ్రీకాళహస్తి టూటౌన్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, రూరల్ ఇన్స్‌పెక్టర్ అజయ్‌కుమార్, బీఎన్ కండ్రిగ ఇన్స్‌పెక్టర్ ఎన్.విక్రమ్, ఎస్ఐ, పోలీసు సిబ్బందిలను అభినందించారు.

ఎస్ఐ నాగరాజు ఫైల్‌ఫొటో

ఎస్ఐ పైకి దూసుకొచ్చిన కారు
పెట్రేగిపోతున్న ఎర్రచందనం స్మగ్లర్లు

ప్రజాశక్తి - డక్కిలి: తిరుపతి జిల్లా డక్కిలి మండల పోలీస్ స్టేషన్‌కు ఎర్రచందనం స్మగ్లింగ్ రవాణాపై సమాచారం వచ్చిన నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున ఎస్సై నాగరాజు తన సిబ్బంది తో కలిసి సంగనపల్లి రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో కారును ఆపుతున్నా ఆపకుండా ఓ కారు ఎస్ఐ నాగరాజుపైకి దూసుకొచ్చింది. దీంతో అతనికి తీవ్ర గాయాలై ప్రాణాలతో బయటపడ్డాడు. సిబ్బంది హుటాహుటిన వెంకటగిరి ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ వాహనంలోనెల్లూరుకు తరలించారు. కావలిలో ఉన్న కుటుంబ సభ్యులకు డక్కిలి పోలీసు సిబ్బంది సమాచారం అందించారు. ఎర్రచందనం స్మగ్లర్లు పేట్రేగిపోతూ పోలీసులకే రక్షణ లేకుండా చేస్తున్నారని స్థానికులు వాపోయారు.

పాత్రికేయుడి మృతికి సంతాపం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పచ్చికాలువ గ్రామానికి చెందిన మాజీ పాత్రికేయుడు, సామాజికవేత్త పాశం జగన్నాథంనాయుడు సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన గతంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి, వార్త తెలుగు పత్రికల్లో పనిచేశారు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ మతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఆయన వెంట ధనుంజయనాయుడు, జానా వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

బొజ్జల సంకల్ప సిద్ధికి పూజలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రజాశీస్సులు పొందడానికి 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సంకల్పం నెరవేరాలంటూ స్థానిక శీతలాంబ గుడి వద్ద ఆ పార్టీ నాయకులు మంగళవారం రాత్రి పూజలు నిర్వహించారు. 108 కొబ్బరి కాయలు కొట్టి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కాసరం రమేష్, దశరధాచారి, రేణుకమ్మ, గుర్రప్పశెట్టి, మిన్నల్ రవి, షేక్ ఖాదర్‌బాషా, వెంకటేశ్వర చౌదరి, డి.వి.నారాయణ, డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, CHITTOOR
E.A.No. 46 of 2022
E.A.No. 11 of 2015
E.A.No. 33 of 2009
E.P.No. 134 of 2009(E.P.2/2005)
O.S.No. 79 of 1999

Between:
Yalapalle Vasanthamm(died) by L.R
...Petitioners
And
L.Hari Prasad & others
....Respondents

NOTICE TO THE 1ST RESPONDENT
L.Hari Prasad S/o Venkatappa,
D.No.18-5-224, Saptahagiri Nagar,
Tirupati,Tirupati District.
Sir,
Please take notice that above Petition in E.A.No. 46/2022 in E.P.No.134/2009(E.P.No.2/2005) stands posted to **20.04.2023 at 10.30 A.M** for your apperance before the Hon'ble court. If you fail to appear on that date either in person or through your counsel the matter will be decided on merits in your absence

Sd/-C.SUBRAMANYAM
Advocate,Chittoor